అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
గురువారం 08 జూన్ 2023

కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-తలమడుగు



మండలంలో బడిబాట కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు మండల కేంద్రంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వినోద్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు మురళీధర్, రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పద్మా, సంధ్యారాణి, అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

కౌటాల : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. మండలంలోని కోయగూడ గ్రామానికి చెందిన నైతం సాగర్ (22) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే సాగర్‌కి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు ప్రయత్నం చేస్తున్నారు. ఇంతలో తాను ఓ అమ్మాయిని ప్రేమించానని తనకి సంబంధాలు చూడవద్దని సాగర్ తల్లిదండ్రులకి చెప్పాడు. దీనికి తల్లిదండ్రులు తొందరపడటం సరికాదని నచ్చజెప్పారు. దీంతో సాగర్ కొన్నిరోజులు కుటుంబ సభ్యులతో మాట్లాడకుండా ఉన్నాడు.తల్లిదండ్రులు సముదాయించగా ఇటీవల కొద్దిగా మారాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ప్రేమించిన అమ్మాయితో పెళ్లి జరగదేమోననే మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు అతన్ని సిర్పూర్ సివిల్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుని తండ్రి నైతం జగన్నాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

నిరుపయోగంగా చేపల మార్కెట్

- ప్రధాన రహదారుల పక్కనే విక్రయం
- లక్షలు వెచ్చించి నిర్మించినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-నిర్మల్

గత రెండు నెలల క్రితం అన్ని హంగులు, సదుపాయాలతో నూతనంగా నిర్మించిన చేపల మార్కెట్ నిరుపయోగంగా మారింది. రూ.లక్షల నిధులు ఖర్చు చేసి నిర్మించిన ఈ నూతన చేపల మార్కెట్లో విక్రయాలు జరగడం లేదు. ఇంకా బస్ డిపో, భాగ్యనగర్ లాంటి ప్రధాన రహదారులు కూడలి పక్కన విక్రయాలు జరుగుతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో దళారులు నూతన చేపల మార్కెట్లో విక్రయాలు చేయడానికి అడ్డుకట్ట వేస్తున్నట్టు తెలుస్తుంది. అధికారుల నిర్లక్ష్యంతో లక్షలు వెచ్చించి నిర్మించిన నూతన చేపల మార్కెట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది.



ఇంకా ప్రధాన రహదారుల పక్కనే చేపల విక్రయం

జూన్ 20వ తేదీ అంటేనే వర్షాకాలం ప్రారంభానికి హేతువు. ముఖ్యంగా ఈరోజు మిరుగు పండుగను నిర్వహిస్తుంటారు. దీనికి ప్రతీకగా ఆనవాయితీగా చేపలను తింటారు. దీంతో చాలామంది చేపలు కొనేందుకు చేపల మార్కెట్లకు వెల్తుంటారు. అయితే బస్ డిపో ప్రధాన రహదారి పక్కన ఫుట్పాపాత్ పై ఇరుకైన స్థలంలో ప్రస్తుతం చేపల విక్రయాలు జరుగుతున్నాయి. అలాగే భాగ్యనగర్ రహదారి కుడలి వద్ద ఈ విక్రయాలు జరుగుతున్నాయి. పార్కింగ్ కోసం నిలుపుదల చేసిన వాహనాలతో ప్రధాన రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అలాగే అపరిశుభ్ర వాతావరణంలో ఈ చేపల విక్రయాలు జరుగుతున్నాయి.

లక్షలు నిధులు ఖర్చు చేసి నిర్మించిన ఫలితం శూన్యం

గతంలో చేపలు మార్కెట్ జిల్లా కేంద్రం లో లేకపోవడంతో పాత గుల్జర్ మార్కెట్, భాగ్యనగర్ బస్ డిపో రహదారి పక్కన చేపల విక్రయాలు చేపడుతున్నారు. దీంతో చేపల వ్యర్థలతో చుట్టుపక్కల ఉన్న కాలనీలో కంపు కొడుతుంది. దీంతో కాలనీవాసులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఈ సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలో చేపల మార్కెట్ లేకపోవడంతో ఇరుకుగా అపరిశుభ్ర ప్రాంతంలో జరగడంతో చేపల మార్కెట్ నిర్మాణానికి అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో ఇంటర్ గ్రేట్ ఫిషరీష్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.50 లక్షలు, సిడిపి నిధుల కింద రూ.15 లక్షలు మంజూరయ్యాయి. దీంతో వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ సమీపంలో గల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కేటాయించారు. ఈ నూతన చేపల మార్కెట్ నిర్మాణానికి 23 డిసెంబర్ 2020 లో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కొంత పనులు నత్తనడకన నడిచినప్పటికీ చివరికి 04 ఏప్రిల్ 23లో ఈ నూతన చేపల భవనం అన్ని హంగులతో పూర్తి కావడంతో మంత్రి ప్రారంభించారు. అయినప్పటికీ పలితం మాత్రం శూన్యంగా మారింది

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

అన్ని హంగులు సౌకర్యాలతో నూతన చేపల మార్కెట్ భవనం వచ్చి రెండు నెలలు అవుతుంది అయినప్పటికీ అందులో చేపల విక్రయాలు జరగడం లేదు. రహదారుల పక్కనే ఈ చేపల విక్రయాలు జరుగుతున్నాయి. రాజకీయ అండదండలతో దళారులు ఈ నూతన చేపల మార్కెట్లో విక్రయాలు చేయడానికి ఇష్టపడడం లేదు. ఎందుకంటే మత్స్యకారులు పట్టుకొచ్చిన చేపలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, వినియోగదారులకు ఎక్కువ ధరలకు ఈ చేపలను విక్రయిస్తారు. చేపలు మార్కెట్లో ఈ తతాంగం జరిగే అవకాశాలు తక్కువ ఉన్నందున సుముఖత చూపెట్టడం లేదు. ఇంతా జరుగుతున్న మత్స్యశాఖ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అన్ని హంగులతో నిర్మించిన నూతన చేపల మార్కెట్లో విక్రయాలు కొనసాగిస్తే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది.









త్వరలో విక్రయాలు జరిగేలా చూస్తాం

నరసింహారావు, మత్స శాఖ జిల్లా అధికారి, నిర్మల్

త్వరలోనే నూతన చేపల మార్కెట్ విక్రయాలు జరిగేలా చూస్తాం మత్స్యకారులకు సొసైటీలకు అవగాహన కల్పిస్తాం. మున్సిపల్ శాఖ సమన్వయంతో నూతన చేపల మార్కెట్లో చేపలు జరిగేలా చూస్తాం.

ఎస్టీ హోదా సాధించేదాకా పోరాటం ఆగదు



నవతెలంగాణ-తలమడుగు

ఐక్య పోరాటాల ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ఎస్టీ హోదా సాధిచుకుందామని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అన్నారు. బుధవారం మండలంలోని బరంపూర్ గ్రామంలో మాలి పటేళ్ల సంఘ సమావేశానికి హాజరై మాట్లాడుతూ మాలిలకు ఎస్టీ హెూదా సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. గ్రామ అధ్యక్షులు, మాలి పటేళ్లు మాలిలను ఏకతాటిపైకి సంఘటితంగా ఉంటేనే కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు మాలీలకు ఎస్టీ హెూదా విషయమై తీర్మానం చేస్తారని తెలిపారు. న్యాయం జరిగి ఎస్టీ హెూదా లభిస్తేనే మాలిలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకెళ్లగలుగుతారని అన్నారు. ఈ నెల 9వ తేదీన తాంసి,తలమడుగు మండలాల రెవిన్యూ మండలాధికారులు, ఎస్సైలను కలిసి మాలి సంఘ అధ్యక్షుల సంతకాలతో కూడిన వినతి పత్రాలు అందిస్తామని కుల ధ్రువీకరణ పత్రాలు, కళ్యాణ లక్ష్మి లాంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సంఘ పెద్దలు పెట్టిన సంతకాలని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతామని, అలా కాకుండా వేరే వాళ్ళు చేసిన సంతకాలను పరిగణలోకి తీసుకోకూడదని తెలిపారు. కొంతమంది అధికారులు అసలు సంఘ అధ్యక్షుని సంతకం లేకుండానే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.కల్యాణ లక్ష్మి పథకాలను ఆమోదించడం చేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్‌ని కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న సెండే, కుచులాపూర్ మహాజన్ విలాస్ సెండే, బరంపూర్ మహాజన్ వినోద్ గురునులే, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంబేకర్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట్రంగే అనిల్, ఉత్తం మాందాడే, రమేష్ గురునూలే తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మనబడి కార్యక్రమంలో జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి అన్నారు. బుధవారం విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో మన ఊరు మనబడి పనుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, తాగునీరు, డ్యూయల్ బెంచీలు, ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాలకు రంగుల పనులను పూర్తిచేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకురాలు, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి అన్నారు. బుధవారం మండలంలోని బొస్రా గ్రామపంచాయతీ పరిధిలోని సుంగుగూడ గ్రామాన్ని ఎస్సీ,ఎస్టీ, మాజీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరాతీశారు. కల్యాణ లక్ష్మి ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్ల, ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ లు, వాటర్ ట్యాంకర్ లు తదితర అనేక పథకాలు చేపట్టారని, వీటితో పాటు అన్నివర్గాల పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. కేసీఆర్ హయంలోనే మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ప్రజలు ఆనందోత్సాహాలతో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, దుర్వా మధు, హన్మంతు, పేందుర్ లక్ష్మణ్ రావు, పెందుర్ లింగు, తదితరులు ఉన్నారు.

సాగు విస్తీర్ణం పెంపొందించేలా ప్రాజెక్టుల అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో ఆయకట్టు సాగు విస్తీర్ణం పెంపొందించే విధంగా జిల్లాలో నీటి ప్రాజెక్టులు అభివృద్ధి జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ మండలంలోని వట్టి వాగు ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఆసిఫాబాద్ నియోజకవర్గ స్థాయి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మీ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆత్రం సక్కు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2104 నుండి 2023 వరకు 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఎన్నో సాగునీటి పథకాలు, ప్రాజెక్టులు, చెరువులు నిర్మాణాలు పూర్తిచేసి ఆయకట్టు చివరి వరకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 8 మండలాలలో దాదాపు 163 చెరువులను మిషన్ కాకతీయ పథకం క్రింద తీసుకొని చెరువు పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టి చెరువు కట్టను పెంచి జిల్లాలోని చెరువులు అన్ని నీటితో కలకలలాడే విధంగా అభివద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో చివరి ఆయకట్టు వరకు నిరంధించడం జరుగుతుందని, ఒకప్పుడు ఈ ప్రాంతం నుండి వలసలు ఉండేవని, జిల్లాలో సాధించిన అభివృద్ధితో ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి వ్యవసాయ పనులకు సహాయపడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 3 మధ్యతరహా ప్రాజెక్టులు, వట్టి వాగు ప్రాజెక్టు, కొమురం భీం, చెలిమెల ప్రాజెక్టుల వల్ల అదనపు ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో లబ్ధిదారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం జరిగిందని, చెరువులు ప్రాజెక్టుల వల్ల రైతాంగానికి సాగునీరే కాకుండా మత్స్యకారులకు చేపలు పెంపకం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంతో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 2014 నుండి ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వంలో సాగునీటి రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంలో జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విన్నవించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జెడ్పిటిసి లు అరిగెల నాగేశ్వరరావు, అజయ్ కుమార్, వేముల సంతోష్, ఎంపి పి అరిగెల మల్లికార్జున్, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.



గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం



నవతెలంగాణ- తలమడుగు

మండలంలోని లింగి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు వన్నెల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రైతు డిక్లరేషన్, యువత డిక్లరేషన్ ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వన్నెల అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ పోరాటంలో యువకుల తమ ప్రాణాలను త్యాగం చేయడంతో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయభేరి మోగించగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రోజురోజుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారాం, మహాజన్,వెంకన్న, విట్టల్, మోహన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్,మైనారిటీ సెల్ అధ్యక్షులు రఫిక్,సంజీవ్, గోవింద్ రావు పటేల్,బాపురావు, సోనేరావు, ఆర్ రామన్న, భీమన్న, బి.నారాయణ, వినోద్ రెడ్డి, రమేష్, రవి, రజావళి, కిషన్, భూమన్న, కిరణ్‌రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో భూములు సస్యశ్యామలం



నవతెలంగాణ-ఖానాపూర్

తెలంగాణ హయాంలో రైతులు అన్ని రకాల భూముల్లో పంటలు వేసుకుని సస్యశ్యామలంగా మార్చుకున్నారని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని జెకె ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గస్థాయి సాగునీటి దినోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటు చూసినా నిండుకుండల్లా చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయన్నారు. కడెం ప్రాజెక్టు ఆయకట్టు కింద అరవై ఐదు వేల ఎకరాల పంట సాగు అవుతుందని అన్నారు.గత వర్షాకాలంలో అధిక వర్షాల వల్ల ఎన్ని కాలువలు దెబ్బతిన్న అధికారులు వెంటనే మరమ్మతులు చేసి రెండు పంటలకు నీళ్ల అందించడం పట్ల అధికారులను అభినందించారు. నేడు వాగులు వంకలు ఏ కాలంలో అయినా ఉప్పొంగి పొర్లుతున్నాయని అన్నారు.రాష్ట్ర సాధన తర్వాత సీఎం కేసీఆర్ వల్లే మనకు ఇలాంటి ఆనందమైన రోజులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర ఆధ్వర్యంలో అన్నప్రాసన

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం వసంత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలతో పాటు గర్భిణీలకు తప్పకుండా సలహాలు సూచనలు అందించాలని సూచించారు. మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో పంపించాలని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు కాటిపెల్లి సునీతరెడ్డి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల, పద్మ, ఆశ వర్కర్స్ సృజన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద యువతి వివాహానికి తాళి, మట్టెలు అందజేత



నవతెలంగాణ-ఖానాపూర్

నిరుపేద యువతి వివాహానికి తాళిబొట్టు మట్టెల ను బుధవారం మంత్రి ఐ కే రెడ్డి వ్యక్తిగత సహాయకులు కృష్ణంరాజు దంపతులు యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఖానాపూర్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం సట్ల భూమన్న కూతురు అనూష పెళ్లికి పసుపు కుంకుమ, పుస్తె మెట్టెలు అందజేశారు. అనంతరం పెళ్లికూతురును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పంబలా భీమన్న, బి సి రమేష్ , సంగర్తి రాజన్న, లక్ష్మీ గణపతి మెడికల్ ప్రసాద్, కాలేరి దివాకర్, అడెపు రవి, శేఖర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
గురువారం 08 జూన్ 2023

వడదెబ్బతో యువకుడి మృతి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలోని దుబ్బగూడ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు ఆడ దినేష్ (19) వడ దెబ్బతో బుధవారం మరణించినట్టు సర్పంచ్ తుమ్రం లక్ష్మణ్ తెలిపారు. మృతుడు రోజువారీ పనుల్లో భాగంగా వ్యవసాయ పనులు చేసి ఇంటికి రాగా అకస్మాత్తుగా అస్వస్థకు గురికాగా, కుటుంబీకులు ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచాడని ఆయన తెలిపారు. వ్యవసాయ పనులుచేసి కుటుంబాన్ని పోషించే హన్మంతుకు ముగ్గురు సంతానం కాగా, చేతికి వచ్చిన పెద్ద కొడుకు చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారిని బుధవారం ఎమ్మెల్సీ టి.రవీందర్ రావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలోని ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు తన మనవడికి ప్రత్యేక అక్షరభ్యాస పూజలు జరిపించి, అమ్మ వార్లను దర్శించుకున్నారు. వీరిని ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఆలయ పీఆర్ఓ విలాస్, బీఆర్ఎస్ నాయకులు మల్లన్న యాదవ్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.



బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- ప్లకార్డులతో సీఐటీయూ నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం రిమ్స్‌లో కార్మికులతో కలిసి ఫ్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మహిళా కుస్తీ యోధులపై బీజేపీ పార్లమెంటు సభ్యులు, రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ మహిళా కుస్తీయోధులపై చేసిన లైంగిక వేధింపులను ఖండిస్తూ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బేటీ బచావో బేటీ పడావో అని నినాదాలిస్తూన్న బీజేపీ స్వంత పార్టీలో మహిళలను వేధిస్తున్న దుర్మార్గులను శిక్షించక పోవడం మహిళల రక్షణ పట్ల వారి చిత్త శుద్ధిని ప్రదర్శిస్తున్నదని అన్నారు వీధుల్లో భారత కీర్తి పతాకను ఎగురవేసి పథకాలు సాధించిన రెజ్లర్లు దేశ రాజధానిలో గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్న బీజేపీ పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెర్క దేవిదాస్, అరుణ్, లక్ష్మి, అనిల్, అనురాధ, అనిత, సునీత, మణెమ్మ, రాజమణి, ప్రేమ, కళ, సంగీత, విజయ, లావణ్య, జ్యోతి పాల్గొన్నారు.

తాంసి: భారత దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చి, మన ప్రతిష్టను ప్రపంచానికి చాటిన మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని బుధవారం సీఐటీయూ అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ డిమాండ్ చేశారు. భీంపూర్ మండలంలోని పిప్పాల్‌కోటి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీఐటీయూ అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 40 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. మే 28వ తేదీన ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ముందు రేజ్లర్లు నిర్వహించిన మహా పంచాయతీ నిరసనను అడ్డుకోవడమే కాకుండా పోలీసులు అత్యంత పాశవికంగా దాడి, లాఠీ చార్జి చేసి పోరాడుతున్న మహిళా క్రీడాకారుల పైనే కేసులు బనాయించారని అన్నారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాలను దారుణంగా తొలగించారు. ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు అనుమతినివ్వ కుండా కేంద్ర ప్రభుత్వం నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదని అన్నారు. అయినా రెజ్లర్లు తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారని అన్నారు. రేజ్లర్ల పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలువాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని అన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళా క్రీడాకారుల పట్ల అనుసరిస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ 2023 జూన్ 7న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్ల స్థాయి మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు, జూన్ 13న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటిని జయప్రదం చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, సునంద, లక్ష్మి పాల్గొన్నారు.



నిర్మల్: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి లలిత డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద ప్లాకార్డ్స్‌తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు భాగ్య, శైలజ, రాజమణి శశికళ, నర్సమ్మ, హేమలత, సునీత, భాగ్య పాల్గొన్నారు.

నిర్మల్: బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో దేశానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిన మహిళ యోధులను లైంగికంగా, మానసికంగా, చిత్రహింసలకు గురిచేయడం హేయమైన చర్యని తెలిపారు. బీజేపీ నాయకులు స్త్రీలను గౌరవించడం మాని, లైంగిక వేధింపులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటివారిని కోర్టులకు పంపి కఠినంగా శిక్షించాలని అన్నారు. దేశానికి హోం మంత్రిగా ఉన్న అమీత్‌షా స్త్రీలను రక్షణ లేని విధంగా వ్యవహరిస్తున్నాని, ప్రధాని మోడీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల మీద జరుగుతున్న దాడులను హిందుత్వవాదులే ప్రోత్సహిస్తున్నారని అన్నారు. భారతదేశానికి దశ దిశ నిర్దేశించే భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలని పేర్కొన్నారు.

పోలీసులు బాధితులపై కేసులు చేయడం సరికాదు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నార్నూర్ మండలంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ, దాడిలో పోలీసులు బాధితులపై కేసులు నమోదు చేయడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ హెచ్చరించారు. బుధవారం ఆ పార్టీ నాయకులు బాధిత కుటుంబీకులకు పరామర్శించేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఇంద్రవెల్లి పోలీసులు వెళ్లనీయకుండా అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ నార్నూర్‌లో జరిగిన ఘటనపై పోలీసులు ఏక పక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడిలో బాధితులను, నిందితులుగా చిత్రీకరించడం మానుకోవాలని అన్నారు. బాధితులకు కుటుంబాలకు ధైర్యం ఇవ్వాలని శాంతియుతంగా పరామర్శకు వెళ్తుండగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పోలీసులు చట్టపరంగా తమ పని చేయాలని హితవు పలికారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి వి.ఆదినాథ్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు ఆర్యన్ మహారాజ్, మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగం, మరప్పా రాజు, అర్క ఖమ్ము, దీపక్ సింగ్, ముండే రాజేశ్వర్, శివ కుమార్ ఉన్నారు.

దుష్ప్రచారం చేస్తే ఊరుకోం

- మున్సిపల్ వైస్ చైర్మెన్ జాబీర్ అహ్మద్



నవతెలంగాణ-భైంసా

తనపై అనవసరపు ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మున్సిపల్ వైస్ చైర్మెన్ హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్యాలయం ముందు ఉన్న భూమి మున్సిపాలిటీ ఆస్తి అని పలుమార్లు కోర్టుకెళ్లిన వారి పిటిషన్లు తిరస్కరించబడ్డాయని నిబంధనల ప్రకారమే ప్రభుత్వ నిధులు రూ.75 లక్షలతో ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామని అన్నారు. అమాయకులను రెచ్చగొట్టి కొందరు బయట శక్తులు అభండాలు మోపుతూ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 1953వ సంవత్సరంలోనే సర్వే నంబర్ 330/2నాలుగు ఎకరాలు మున్సిపాలిటీ కేటాయించడం జరిగిందన్నారు. వాటిని విడతలవారీగా పలు కార్యాలయాలకు కేటాయించామని అన్నారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అవుతున్న తరుణంలో అది ముస్లిం స్మశాన వాటిక అంటూ, లేదా వక్ఫ్ బోర్డ్ భూమి అంటూ కొందరిని కావాలనే ఉసిగొలుపుతున్నారని అన్నారు. ఇకనైనా దుష్ప్రచారం మానుకోవాల్సిందిగా సూచించారు. సమావేశంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఫైజుల్లాఖాన్, కోఆప్షన్ సభ్యులు ఇంతియాజ్ ఉన్నారు.

రాష్ట్ర పోలీసులు దేశానికే ఆదర్శప్రాయం : జెడ్పీ చైర్మెన్

- ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు
- ప్రతిభ కనబర్చిన పోలీసులకు పథకాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకలలో పోలీసుశాఖకు సంబంధించిన సురక్ష దినోత్సవం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్యే జోగు రామన్న, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రీజ, డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజా రెడ్డి, పోలీసు అధికారులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కళాజాత బృందాల నడుమ పోలీసు శాఖకు అందించిన అభివృద్ధి తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు అభివృద్ధితో కూడిన ఒక వీడియోను ప్రదర్శించారు. అదేవిధంగా పోలీసులకు కష్టాన్ని గుర్తించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులచే నిర్వహించారు. ఈ మేరకు జిల్లా జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో పోలీసు శాఖ పాత్ర కీలకమైనదని అన్ని విధాలుగా రాష్ట్ర ఏర్పాటులో పోలీస్ శాఖ సహకరించి, తన వంతు పాత్ర పోషించిందని తెలియజేశారు. రాష్ట్ర నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో మొదలైందని తెలిపారు. నూతన రాష్ట్రంలో పోలీసు శాఖకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, ప్రజల రక్షణకై అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలలో ఉన్న అధునాతన పోలీసు వ్యవస్థకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు విధులను నిర్వర్తిస్తున్నారని తెలియజేశారు. మారుమూల ఆదివాసీ గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు అందించడం సాధ్యమవుతుందని అన్నారు. అనడానికి ముఖ్య కారణం ఒకప్పుడు జిల్లాలో పోలీసు శాఖ చేసిన వీరోచితమైన పోరాటమే కారణమని గుర్తు చేశారు. ప్రస్తుతం నేరస్తులపై శిక్ష శాతం పెంచి కఠినాతి శిక్షణలు పడేలా పరిశోధనల నిర్వర్తించడం పోలీస్ శాఖ సమర్ధవంతమైన పని తనానికి నిదర్శనమని గుర్తు చేశారు. నేరాలను నియంత్రించినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం మరింతగా పెరుగుతుందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలలో మమేకమై నేర నియంత్రణ చేస్తూ చక్కటి విధులను నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ కార్యాలయాలు సిబ్బందిని నియమించడం ప్రజల సంరక్షణలో ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే శాంతి భద్రతలను అదుపులో ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు దేశానికే ఆదర్శప్రాయంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. దేశంలో పోలీసులపై ఎటువంటి అవార్డులు వచ్చిన తెలంగాణ పోలీసులకే వరిస్తుందని గుర్తు చేశారు. పోలీసు వ్యవస్థ పటిష్టం చేసినప్పుడు రాష్ట్రంపై నమ్మకం పెరిగి పెట్టుబడులకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లా అభివృద్ధి ఎంతగానో జరిగిందని 250 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్స్ సెంటర్ 241 నూతన వాహనాలను జిల్లాకు కేటాయించి, ప్రజల సంరక్షణలో నిరంతరం జిల్లా పోలీసులు అప్రమత్తమై ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను విజయవంతంగా కాపాడుతున్నట్లు తెలియజేశారు. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట సేవా పథకం అతి ఉత్కృష్ట సేవా పథకాలను సిబ్బందికి అందజేయడం జరిగిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలు ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన 35 మంది పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ బెటాలియన్ కమాండెంట్ వేణుగోపాల్, అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాసరావు, సమైజాన్ రావు, డీఎస్పీలు వి.ఉమేందర్, సీహెచ్ నాగేందర్, సిబ్బంది, పీపీలు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.



టాక్లి గ్రామంలో పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం



నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని టాక్లి గ్రామంలో బుధవారం పల్లె పల్లెకు బీజేపీ గడపగడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌రావు పటేల్ స్థానిక నాయకులతో కలిసి బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలోని గడపగడపకు వెళ్లి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కేంద్రంతో పాటు రాష్ట్రంలో మరింత అభివృద్ధి పరుస్తామని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నా కూలీల వద్దకు వెళ్లి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీలో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-నార్నూర్

కేజీబీవీ పాఠశాలలో బాలికలకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని గాదిగూడ కేజీబీవీ ఎస్ఓ ప్రియాంక అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గాదిగూడ మండల కేంద్రంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ బాలికలకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కల్పించారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీతో పాటు ఆరో తరగతిలో 28 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థినులు గాదిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీని సంప్రదించి అడ్మిషన్ పొందాలని కోరారు. వారి వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరిట కేసీఆర్ దగా



నవతెలంగాణ-లక్ష్మణచాంద

దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు ఎస్.గంగన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.గంగన్న మాట్లాడుతూ, గడిచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో కేసీఆర్ మోసం చేశాడని, రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. నీళ్ల నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగిందని, రాష్ట్ర సాధన ఉద్యమంలో సబ్బండ వర్గాలు పాల్గొన్నాయని అన్నారు. దీక్ష దివస్ సందర్భంగా ఈ నెల 12వ తేది న నిర్మల్ జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మీ, గంగామణి, పద్మా , కవిత పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ పట్టణ కన్వీనర్ అక్షయ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం డీఐఈఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తున్నాయని అన్నారు. ఫీజుల పేరిట వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. అటువంటి కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఐఈఓ రవీందర్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నిఖిల్, మహేష్, పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-నార్నూర్



0 నుండి 5 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ సూచించారు. బుధవారం గుంజాల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు టీకాలు ఇచ్చారు. టీకాలు వేయించడం వల్ల చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణులు నెల నెల పరీక్షలు చేయించి టీడీ టీకాలు తీసుకోవాలని కోరారు. వారివెంట వైద్య సిబ్బంది హిమబిందు, ఉష, విద్యారాణి, ఆశా సత్యశీలా, అంగన్‌వాడీ జయశీలా ఉన్నారు.

ఆర్‌పీఐ సభ విజయవంతం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లా కేంద్రంలో రామ్ లీలా మైదానంలో నిర్వహించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సభను విజయవంతం చేసిన వివిధ వర్గాల ప్రజలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందీప్ దాండగే కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది వరకు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించిన వంచిత్ బహుజన్ అఘాడిని రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియాలో విలీనం చేయడం జరిగిందని ప్రకాష్ అంబేద్కర్ తెలియజేశారు. ఇది వరకు వంచిత్ బహుజన్ అఘాడిలో కొనసాగించిన కమిటీలు ప్రకాష్ అంబేద్కర్ సభతో రద్దు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. త్వరలో జాతీయ అధ్యక్షులు ప్రకాష్ అంబేద్కర్ ఆదేశానుసారంగా నూతనంగా వార్డ్, టౌన్, మండలల వారిగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని వివరించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియాలో కార్యకర్తలు పెద్ద మొత్తంలో చేరి పార్టీని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు నాగసేన్ బాబు మాన్కర్, ఆదిలాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు పంచశీల్ గుల్వే, లీగల్ అడ్వైజర్ జొన్దలే అజయ్ కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు వర్షా కాంబ్లె, ఆర్తి కానిందే, అశ్వజీత్ పాల్గొన్నారు.

లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో చోరీ

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని చింతగూడ గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డుపై ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్టు జన్నారం ఎస్సై సతీష్ తెలిపారు. ఆలయంలో ఉన్న హుండీ పగలగొట్టి, సగం వరకు డబ్బులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



పట్టణంలోని 17, 20 వార్డుల కౌన్సిలర్లు రామిడి ఉమాదేవి-కుమార్, బోయినపల్లి అనిల్ రావు ఆధ్వర్యంలో కేసీఆర్ సభను విజయవంతం చేయాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 9న మంచిర్యాలలో సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవతం చేయాలని, కుటుంబ సభ్యులతో సభకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి మహేందర్ సీనియర్ నాయకులు గోపు రాజం యువ నాయకులు గోనె రాజేందర్, రామిడి లక్ష్మి కాంత్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

ఫిట్ సెక్రటరీపై అధికారులు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



ఆర్కే-7 గనిలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా పనిచేస్తున్న మెండే వెంకటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ నాయకుడు అజీజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం అజీజ్ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ విష్ణు అనే జనరల్ మజ్దూర్ అనే కార్మికుడు మాన్వేలో జరిగిన గొడవ కారణంగా తనను కలిశాడని, ఆ విషయాన్ని ఫిట్ సెక్రటరీగా పనిచేస్తున్న మెండే వెంకటి వద్దకు తీసుకెళ్లగా తనను ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ దుర్భసలాడారని పేర్కొన్నారు. తన వ్యక్తిత్వాన్ని, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో తిడుతూ దాడికి ప్రయత్నించాడని తెలిపారు. ఫిట్ సెక్రటరీ రోజు అధికార బలంతో ఉచిత మస్టర్లు పడుతూ ఇంటికి వెళ్తున్నాడని ఆరోపించారు. అలాగే బెల్ట్ దగ్గర పని చేసే కార్మికులకు సర్ఫేస్‌లో తేలికపాటి పనులు ఇప్పించినందుకు రూ.10000 వరకు వసూలు చేస్తున్నాడని తెలిపారు. అధికారులు స్పందించి పెట్ సెక్రటరీ వెంకటి, అతని అనుచరులపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఒంటరిగా పోటీ



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఒంటరిగానే పోటీ చేస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. బుధవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంలో మెరుగైన వేతన ఒప్పందం సాధించామని, అవగాహన లేని కొంతమంది విమర్శించడం సరికాదని పేర్కొన్నారు. కార్మికులను మోసం చేసి సరేనా ఏదైనా ఒప్పందం సాధించడంలో విఫలమయ్యామని విమర్శించే వారు బహిరంగ చర్చకు రావాలని అన్నారు. సెంట్రల్ కోడ్ ప్రకారం సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాలని ఉందని, కానీ టీబీజీకేఎస్ ఏఐటీయూసీ, ఐఎన్టియూసీ, హెచ్ఎంఎస్ నాయకులు నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు ఎన్నికలు జరిగితే కార్మికుల సంక్షేమాన్ని ఎవరు పట్టించుకోరని తెలిపారు. అలాగే ఎన్నికల్లో రెండు ఓట్ల పద్ధతిని కొనసాగించాలని సీఐటీయూ ప్రతిపాదించిన కూడా జాతీయ సంఘాలు మద్దతు తెలుపలేదని పేర్కొన్నారు. రెండు ఓట్ల పద్ధతిని కొనసాగించడం కార్మికుల సంక్షేమం కొరకే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి గోదారి భాగ్యరాజు, నాయకులు మిడివెల్లి శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- దండేపలిలో విద్యుత్ తీగ తెగిపడి వద్దురాలు అక్కడిక్కడే మృతి



నవతెలంగాణ-దండేపల్లి

విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంకు నిండు ప్రాణం బలయిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో దుర్గం చిన్నక్క(70) అనే వృధురాలుపై ప్రమాదశాత్తు విద్యుత్ ఎల్టి తీగ తెగిపడి మంగళవారం అక్కడిక్కడే మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు మంగళవారం ఉదయం తన ఇంటి ముందు వాకిలి ఊడిచి అలుకు చలేందుకు నీటి కోసం ఇంటి ముందర నల్ల దగ్గరకి నీరు పట్టుకునేందుకు వెళ్లింది. అదే సమయంలో ఇంటి ముందు ఉన్న విద్యుత్ తీగ ఆమెపై తెగిపడటంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఇంటి సమీపంలో రోడ్డు పక్క చెట్లు మధ్య నుంచి విద్యుత్ తీగలు ఉన్నాయని పలుమార్లు విద్యుత్ సిబ్బందికి చెప్పిన పట్టించుకోలేదు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా వృద్దురాలకు విద్యుత్ తీగ తెగిపడి మృతి చెందిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనలానికి దండేపల్లి ఎస్సై కుందారపు ప్రసాద్ తమ పోలీసు సిబ్బందితో చేరుకోని ప్రమాదంపై విచారణ చేపట్టారు. మృతురాలు మనువడు దుర్గం అర్జున్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అన్నప్రాసన



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని హస్టల్ తండా గిరిజన గ్రామంలో బుధవారం ఐసీడీఎస్, సీడీపీఓ రేష్మ, సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ జయశ్రీ ఎంపీటీసీ సౌజన్య పాల్గొన్నారు.

ఆదివాసి మహిళపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలి



నవతెలంగాణ-చింతలమనేపల్లి

మండలంలోని డబ్బా గ్రామంలో ఆదివాసీ మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నక విజయ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ వివాహితపై డబ్బా గ్రామ సర్పంచ్ కుమారుడు అబ్దుల్ రషీద్ దొంగచాటున అమే ఉంటున్న ఇంటిలో చొరబడి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. ఇది గమనించిన స్థానిక గ్రామస్తులు పట్టుకోవడానికి ప్రయత్నించగా అతను పారిపోతు ఉండగా వెంబడించి మరి అతన్నిపట్టగా అతను నాకేం సంబధం లేదు వట్టిగా వచ్చాను అంటూ వారితో వాగ్వాదానికి దిగగా ఆ గిరిజనేతరుడు ఆదివాసీ జాతిని కించపరిచే విధంగా జాతినీ తీవ్రంగా దుసించాడని తెలిపారు. ఇది ఆదివాసీ గ్రామస్తులు సహించలేక చితకబాది దేహశుద్ధిచేసి కట్టివేశారని అన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆ ఆదివాసీ కోయ వివాహితను మాయా మాటలు చెప్పి అమే పుట్టింటికి పంపించారని ఆరోపించారు. అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే ఉరి తీయాలని తుడుందెబ్బా జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్ డిమాండ్ చేశారు. ఆయనతోపాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు సీడం గణపతి ఉన్నారు.

గనిని తనిఖీ చేసిన డీడీఎంఎస్ అధికారులు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గనిని బుధవారం డీడీఎంఎస్(మైనింగ్) ప్రేమ్ కుమార్ తనిఖీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా రక్షణాధికారి శ్రీధర్, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోతు రాముడు, గని మేనేజర్ సాయిప్రసాద్‌తో కలిసి గని లోపల పని స్థలాలను తనిఖీ చేశారు. అలాగే గనిలో చేపడుతున్న రక్షణ చర్యలను, ఫైర్ సీల్ గోడల నిర్మాణాన్ని పరిశీలించి గని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఫైర్ సీల్ గోడల వద్ద చేపడుతున్న రక్షణ చర్యలను గని మేనేజర్ సాయిప్రసాద్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి రవి శంకర్, అండర్ మేనేజర్ రవీందర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ తోట రమేష్, సర్వే ఆఫీసర్ శ్రీనివాస్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్‌రావు, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ రఘురాం పాల్గొన్నారు.

14న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం ఈ నెల 14వ తేదీన ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత నెల 27వ తేదీన ఎంపీపీ చునర్కర్ సువర్ణ ఆమోదంతో ఈనెల 14వ తేదీ బుధవారం రోజున ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

రక్షణ చర్యలపై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో గనులలో తీసుకుంటున్న రక్షణ చర్లపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులతో జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ నాగేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ వెంకన్న, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ ప్రేమ్ కుమార్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న భూగర్భ, ఉపరితల గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై కూలంకషంగా చర్చించారు. భూగర్భ, ఉపరితల గనులలో పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు తప్పనిసరిగా రక్షణ నియమాలు పాటిస్తూ, వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరించాలని, ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి డీజీఎంఎస్ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తూ వ్యక్తిగత రక్షణ కలిగి ఉండి, ఇతరులను రక్షించాలని పేర్కొన్నారు. గనిలో ఎటువంటి ప్రమాదం సంభవించకుండా తగు జాగ్రత్త చర్యలను పాటిస్తూ ఉండాలని, వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి వ్యక్తిగత రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలని, సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌ను ఎల్లవేళలా ఉద్యోగులకు అధికారులకు తెలియజేస్తూ వారి పనులలో నిష్టాతులను చేయాలని సూచించారు. ప్రమాద రహిత సింగరేణిగా చేయడానికి కావలసిన అన్ని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా డీజీఎంఎస్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ పి రమేష్ బాబు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం.శ్రీనివాస్, వి పురుషోత్తమరెడ్డి, ఏజెంట్లు ఏవీ రెడ్డి, రాముడు, శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

ఘణంగా దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-కౌటాల

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలో అడుగుతున్న శుభ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ రెండవ తేదీ నుండి 21 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మండలంలో కౌటాల తలోడి గ్రామపంచాయతీలతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో ఆరవ రోజు ఉత్సవాలు మహిళలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలోని చెరువు కట్టలపై భోజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఒజ్జల మౌనిష్, తలోడి గ్రామంలో సర్పంచ్ శంకరమ్మ, కార్యదర్శి సాయి కృష్ణ ఈ సంబరాలను ఘనంగా నిర్వహించినారు.

ఒక్కటైన ప్రేమ జంట



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని తుమ్మిడిహెట్టి పుష్కర ఘాట్ సాక్షిగా ఒక్కటైన కులాంతర ప్రేమ జంటకు ఇరు గ్రామాల పెద్దమనుషులు కార్తీక స్వామి ఆలయంలో వివాహం జరిపించారు. పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల మానేపల్లి మండలంలోని రన్నివెల్లి గ్రామానికి చెందిన వర్దాల సునంద సత్యన్నా ఏకైక కూతురు కృత్తిక అదే గ్రామానికి చెందిన కొడప కళావతి కారుల మూడవ సంతానం కాంతారావుతో బుధవారం ప్రేమ వివాహం జరిపించినట్లు పెద్దలు తెలిపారు. ఇరు కుటుంబాలు ఒప్పుకోకపోవడంతో ప్రేమ పెండ్లి చేయాలని పెద్దలను ఆశ్రయించడంతో పెద్ద మనుషులు ఇరు కుటుంబాలను ఒప్పించి ఈ వివాహం జరిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల పెద్ద మనుషులు పంచులు ఒక్కటై ప్రేమ జంటను అభినందించి ఆశీర్వదించారు.

ఎన్నికల సయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

గుర్తింపు సంఘం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం ఎస్ఆర్పీ-1 గనిలో బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 200 గజం ఇళ్ల స్థలం కేటాయించాలని, వడ్డీ లేని రూ.10 లక్షల రుణాన్ని మంజూరు చేయాలని, మారుపేరులతో ఉన్న కార్మికుల పేర్లను సరిచేయాలని, అలాగే 35 సంవత్సరాలు పైబడిన కార్మికుల పిల్లల వయసు 40 సంవత్సరాలకు పెంచి పెండింగ్‌లో ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. 11వ వేతన ఒప్పందం సాధించడంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. అదేవిధంగా కోల్ ఇండియాలో కార్మికులకు చెల్లించే విధంగా పెరిక్స్ పైన ఇన్కమ్ టాక్స్‌ను యాజమాన్యమే భరించాలని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులకు ఇన్కంటాక్స్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ జరుగుతున్న సమయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జూన్ 11న కొత్తగూడెంలో ప్రజా గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, సింగరేణి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ఎస్కే బాజీ సైదా, వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి కొట్టే కిషన్ రావు, నాయకులు చంద్రమోహన్, నర్సింగరావు, రాజయ్య అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

సీపీఐ ప్రజాగర్జణ సభ విజయవంతం చేయండి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కొత్తగూడెంలో జూన్ 11వ తేదీన నిర్వహించనున్న ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం సీపీఐ ప్రజా గర్జన పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. ప్రజాగర్జన సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని సింగరేణి ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణకు ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తదితర సమస్యలపై ప్రజా గర్జన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాగర్జన సభకు కార్మికులు, కర్షకులు, మేధావులు, పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఎండీ అక్బర్ అలీ, మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, నక్క వేంకటస్వామి, పార్టీ ప్రజాసంఘాల నాయకులు దుర్గం దేవాదాస్, మారపల్లి రవి, ఏగుడ మొండి, జంగపల్లి సత్యనారాయణ, మాదాసు శంకర్, కె.దేవానందం,గోడిసెల గురువయ్య పాల్గొన్నారు.

పద్మశాలి భవన నిర్మాణం పనులు ప్రారంభం



నవతెలంగాణ-భీమారం

మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన భీమారం పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో గతంలోనే భవణ పునాది నిర్మించి ఉండగా నేడు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ద్వార బంధనం ఏర్పాటు చేసినట్లు భీమారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుడిమల్ల వెకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా కుల సంఘ సమావేశాలకు స్వంత కమ్యూనిటి హాల్ లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. నిర్మాణం పనులు పూరైన ఇకమీదట నుంచి కుల సంఘం సంక్షేమా అభివృది కార్యక్రమాలకు సంభందించి ప్రతీ సమావేశాలు ఇక్కడే నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాటేటి తిరుపతి, గుడిమల్ల సత్యనారాయణ, బండి మొండి, గౌరయ్య, రవిందర్, రమేష్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

మానసిక వికలాంగుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ- కడెం



కడెం మండల కేంద్రానికి చెందిన మానసిక వికలాంగుడు చింతల చంద్రవాసుకు జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు ఎల్లంకి భూపాల్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న వారికి ప్రతినెల రెండు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఇచ్చోడ : ఇచ్చోడ మండలంలోని సాథ్ నంబర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముక్రా(బి)చెందిన బలే శ్రీనివాస్ (17), హఫీజ్ తో కలిసి మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని బైక్ మెకానిక్ దుకాణానికి వచ్చి తిరిగి రాత్రి ఇంటికి ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యలో సాథ్ నంబర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై అతి వేగంతో డివైడర్‌ని ఢీకొనడంతో ఇద్దరు కింద పడిపోయారు. బలే శ్రీనివాస్ (17) తలకు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అగ్గిమల్ల గణేష్

నవతెలంగాణ-అదిలాబాద్ అర్బన్



ఆదిలాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అగ్గిమల్ల గణేష్ మహారాజ్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ప్రకటించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కోఆర్డినేటర్ గాను వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ధర్మ సమాజం పార్టీ ఆదిలాబాద్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఇదివరకే ప్రకటించడం జరిగింది. జిల్లాలో ఉద్యమ వ్యాప్తి , పార్టీ కార్యక్రమాలను అట్టడుగు, అన్నగారిన వర్గాలకు రాజ్యాధికారం దిశగా నడిపించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహరాజ్ పేర్కొన్నారు. పూలే అంబేద్కర్ కాన్షీరాంల ఆలోచనలు, ఆచరణాత్మకంగా నడిపిస్తామని తెలియజేశారు.భారత రాజ్యాంగ విలువలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల ఐక్యత, చైతన్యం కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు. వీరికి పలువురు దళిత, బహుజన సంఘాల నేతలు అభినందనలు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రాజేశం డిమాండ్ చేశారు. బుధవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికులకు జాతీయ సంఘాల నాయకులు న్యాయం చేయలేకపోయారని విమర్శించారు. సింగరేణిలో దాదాపు రూ.26 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడి గురి చేస్తున్నారని తెలిపారు, పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కూడా ప్రతి సంవత్సరం కంపెనీ ఉద్యోగులకు పంచే లాభాలను, కాంట్రాక్ట్ కార్మికులకు పంచడం లేదని వాపోయారు. కాంట్రాక్ట్ కార్మికుల కూడా లాభాల వాటా ఇవ్వాలని, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని జూన్ 9వ తేదీన సమీకృత కలెక్టర్ భవనాన్ని ప్రారంభించడానికి వస్తున్న ముఖ్యమంత్రి కి కాంట్రాక్ట్ కార్మికుల తరఫున మెమొరండాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్, నాయకులు రాచర్ల రాజేశం, సర్వ శ్రీనివాస్, కోట గణపతి గోపు సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

బయటపడ్డ నాణ్యత లోపం

- గాలిదుమారానికి లేచిపోయిన స్మశానవాటిక షెడ్డు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్‌లో బుధవారం సాయంత్రం వీచిన గాలి దుమారానికి గోదావరి నదీ తీరంలో ఉన్న స్మశాన వాటిక షెడ్డు మొత్తం లేచిపోయి కిందపడిపోయింది.



లేచిపోయిన రేకులషెడ్డు కరెంట్ తీగలపై పడటంతో పక్కనే ఉన్న స్తంభం విరిగింది. దీంతో పుష్కరఘాట్ ప్రాంతానికి విద్యుత్ సరాఫరా నిలిపేశారు. ఏడాది క్రితం రూ: 60 లక్షలతో నిర్మించి స్మశాన వాటిక షెడ్డు చిన్న పాటి గాలికే లేచిపోవడం పనుల్లో నాణ్యత లోపాన్ని ఎత్తిచూపుతోంది. రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారిపై అడ్డంగా షెడ్డుపడటంతో అటువైపునకు పోయే రైతులకు ఆటంకం ఏర్పడింది. కూలిన షెడ్డును వెంటనే తీసివేయించి విద్యుత్ పునరుద్ధరణ పనులు జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

సాగునీటి రంగంలో అనేక మార్పులు

- రాష్ట్రం వచ్చిన తర్వాతే అభివృద్ధి
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ- నిర్మల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని దివ్యా గార్డెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్లలో సాగునీటిలో ఎన్నో మార్పులు జరిగాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలలో పూడిక తీయించి, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే సాగునీటిలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. 2014 ముందు తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు అంత మాత్రంగానే ఉన్నాయని, కరువు కాటకాలు వచ్చిన సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని అన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్ళు, నిధులు, నియామకాల లక్ష్యంగా సాగిందని, అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి అనుబంధంగా ఉండే నీటి వనరులను అభివృద్ధి చేయడంలో సఫలీకృతమైందన్నారు. గోదావరి, కృష్ణ ఇతర నదులపై పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల్లో మిషన్ కాకతీయ ద్వారా మట్టి తీత పనులు, హరితహారంలో మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ తదితర చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం నీటిపారుదల సిబ్బంది కి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ స్రవంతి, శాఖ అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



నవతెలంగాణ-జన్నారం

మంచి భవిష్యత్తు కోసం చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఆ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మనఉరు-మనబడి ద్వారా సమకూరుతున్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ తరగతుల వివరాలు ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి విద్యార్థికి రెండు జతల, యూనిఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, 6 నుండి10వ తరగతి వరకు ఉచిత నోట్ బుక్‌లు మధ్యాహ్నం భోజన పథకం లాంటివి వివరిస్తున్నారన్నారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మండలం నుండే 10 జీపీఏ సాధించడం జరిగిందని, ఎన్‌ఎంఎస్ స్కాలర్ షిప్ పోటీల్లో జిల్లాలో 57 మంది విద్యార్థులు ఎంపిక కాగా 26 మంది మనమండలం నుండే ఎంపికయ్యారని పేర్కొన్నారు. సుమారుగా 40 మంది విద్యార్థుల వరకు గురుకుల పాఠశాలలకు ఎన్నికై మన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ముందున్నాయని తెలిపారు.



వేలాది ఎకరాలకు సాగునీరు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లా వాసుల చిరకాలవాంఛ అయిన పెన్‌గంగా ప్రాజెక్టు పనులను ప్రారంభించి వేలాది ఎకరాలకు సాగు నీరు అందించడానికి ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాగునీటి రంగంలో ప్రగతి ప్రవాహం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. నీటి పారుదలశాఖ ద్వారా చేపట్టిన ప్రగతి పనుల వివరాలను ఈఈ రవీందర్ చదివి వినిపించారు. సాగునీటి రంగంలో సాధించిన ప్రగతిని అధికారులు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్ల, నిధులు, నియామకాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతి సారి ఎన్నికల సమయంలో హామీగా ఉండే పెన్ గంగా ప్రాజెక్టు పనులను ప్రారంభించడం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాక ముందు శంఖుస్థాపన చేసిన సాత్నాల ప్రాజెక్టు ద్వారా 24 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవారని గుర్తు చేశారు. సాగు రంగానికి విశేష ప్రాధాన్యతను ఇస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్, మావల తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

చెరువుల పండుగ విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-తాంసి

మండలంలోని 'ఊరూరా చెరువుల పండుగ' విజయవంతం చేయాలని జెడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీడీవో ఆకుల భూమయ్య అన్నారు. బుధవారం రోజున మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు అధికారులకు చెరువుల పండుగపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డప్పులు, బోనాలు, బతుకమ్మ లతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కట్ట మైసమ్మకు పంతుల్లతో పూజలు చేయించాలని తెలిపారు. గోరేటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుపై ఇతర కవులు రాసిన పాటలను వినిపించాలని తెలిపారు. మత్స్యకారులు వలల ఊరేగింపులు, చెరువు కట్టలపై సభలు ఘనంగా చేపట్టాలని అన్నారు. సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు ప్రజలతో కలిసి చెరువు కట్టపై సహపంక్తి భోజనాలు చేసేలా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి, భీంపూర్ జెడ్పీటీసీ కుమ్ర సుధాకర్, మండల వ్యవసాయ శాఖ అధికారి రవీందర్, సర్పంచులు స్వప్న రత్న ప్రకాష్, సదానందం, వెంకన్న, తూర్పు బాయి,అశోక్ అశోక్ ,పంచాయతీ కార్యదర్శులు గంగన్న, బండి విజయ్ కుమార్ పలువురు ఉన్నారు.

సర్పంచ్ తనయుడిపై అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలో సర్పంచ్ కుమారుడిని గ్రామస్తులు కట్టేసి చితకబాదిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒక వితంతువుతో అక్రమ సంబంధం నెరుపుతున్నట్లుగా సమాచారంపై డబ్బా గ్రామానికి చెందిన అబ్దుల్ రషీద్ అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు సిబ్బంది తెలిపారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు వాటిలో సాధించిన ప్రగతిని ఉత్సవ కార్యక్రమాల ద్వారా వివరంగా తెలియజేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈనెల రెండో తేదీ నుంచి 22 వరకు ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగానే బుధవారం సాగునీటి దినోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈఈ ప్రభాకర్ తమ శాఖ ప్రగతి నివేదికను ప్రవేశపెట్టారు. నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల్లో 332 చెరువులు, 13 చిన్న నీటి ఎత్తిపోతల పథకాలు, రెండు మధ్యతరహా నీటిపారుదల ఆయకట్టు ఉన్నాయని పేర్కొన్నారు. వీటి పరిధిలో ఉన్న వ్యవసాయ భూములకు సాగునీటి వసతిని కల్పించుటకు, వివిధ నీటిపారుదల పనులు అనగా కొత్త చెరువులు నిర్మాణం కాలువల మరమ్మతులు, చేపట్టుతున్నామని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధా ప్రాజెక్ట్‌లో నదిపై బ్యారేజ్, చింతలమానేపల్లి రవీంద్రనగర్ గ్రామ సమీపంలో 11 కిలోమీటర్ల వద్ద పంప్ హౌస్‌లు నిర్మించి నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల్లో 43, 364 ఎకరాల కొత్త, 13,484 ఎకరాల పాత ఆయకట్టును నిర్ధారించుటకు ప్రణాళికలు తయారు చేసి కేంద్రజల వనరు శాఖకు అనుమతులు కొరకు పంపించడం జరిగిందని తెలిపారు. మధ్యతరహా పాల్వాయి పురుషోత్తమరావు ప్రాజెక్ట్ వలన దహెగాం మండలంలో 11,150 ఎకరాలకు సాగునీరు అందించడానికి రూ.55 కోట్ల వ్యయంతో నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. కుమురంభీం ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 23,781 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు కాగజ్‌నగర్ మండలంలో పెద్ద వాగుపై 15వేల ఎకరాలకు సాగునీరు అందించుటకు నిర్మించబడుతుందని అన్నారు. ప్రస్తుతం 80శాతం పనులు మాత్రమే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మైనర్ ఇరిగేషన్ మిషన్ కాకతీయ పథకంలో భాగంగా నియోజకవర్గంలో నాలుగు విడతలుగా చేపట్టిన 249 చెరువుల అభివృద్ధి కాలువల మరమ్మత్తుల, నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మొదటి స్థానంలో ఉందని అన్నారు. రైతులకు సాగునీరు, విత్తనాలు, ఉచిత కరెంట్ అందించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వ పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. నియోజవర్గ ప్రజల తరఫున సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీపీ సువర్ణ, సర్పంచ్ పర్వీన్ నీటిపారుదలశాఖ డీఈలు భానుమూర్తి, భద్రయ్య వెంకటరమణ, తిరుపతి, ఏఈ నవీన్, రైతులు పాల్గొన్నారు.

ఖైరిగూడ ఓసీని సందర్శించిన డైరెక్టర్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వరరెడ్డి, బెల్లంపలి జీఎం దేవేందర్‌తో కలిసి బుధవారం సందర్శించారు. బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత, సివిల్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టి వాగు డైవర్షన్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వర్ష కాలంలోపు సివిల్ పనులు, కట్టల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గోలేటిలోని జీఎం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, ఎజీఎం తిర్మల్‌రావు, పీఓఎన్ సత్యనారాయణ, సతీష్‌బాబు, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, పీఈ రాజాజీ, మేనేజర్ ప్రవీణ్ ఫాటింగ్, డీవైపీఎం నాగుల వేణు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 58 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
R.SHIVARAM& OTHERS.
.....Opponents

To,
Opposit Parties

5. KATLA RAJ KUMAR S/o Gattaiah, age: 35 years, H.No: 8-149, Bhagathsingh Nagar, Ramakrishnapur, Dist. Mancherial. (General Mazdoor, Shanthikhani mine, The Sccl Ltd., Mandamarri, Dist. Mancherial,)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the 24.06.2023, by 11.30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 64 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
P.GREESHMA & OTHERS.
.....Opponents

To,
Opposit Parties

4. IPPA SHANKAR, S/o Mallaiah, age: 43 years, H.No: 19-1-106, Ashok Nagar, Bellampalli, Dist-Mancherial. (Line Inspector, O/o A.A.E/OP/NPDC Of TS Ltd., Bellampalli (T) Dist-Mancherial)

6. MALLARAPU SRAVAN KUMAR S/o Shankaraiah, age: 32 years, Q.No: 240, H.No.21-1-120/1, No.2 Incline Basthi, Bellamaplli, Dist-Mancherial. (General Mazdoor, Shanthikhani, The Sccl.Ltd., Bellampalli)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the **24.06.2023, by 11.30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 65 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
S.RAJAKUMAR& OTHERS.
.....Opponents

To,
Opposit Parties

3. KOTHAPALLI RAVI, S/o Posham, age: 39 years, Q.No: G-12, Pranahitha Colony, Mandamarri, Dist. Mancherial. (Supportman, KK-5 Incline, The Sccl Ltd., Mandamarri, Dist. Mancherial.)

5. DASARI NARENDAR S/o Rajaiah, age: 41 years, H.No: 13-98, Vidyanagar, I.B.Chowrastha, Khanapur, Dist-Nirmal. (Forest Beat Officer, O/o F.R.O. Dimmadurthy, Mandal-Mamada, Dist-Nirmal)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the **24.06.2023, by 11.30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 60 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
S.RAJESH& OTHERS.
.....Opponents

To,
Opposit Parties

1. SOPPARI RAJESH, S/o Rajamallu, age: 50 years, Beside H.No: 24/4/A1 (Neibour House), Umamaheswar Colony, Patel Colony, Naspur, Dist. Mancherial. (General Mazdoor, SRP-1 Incline, The Sccl Ltd., Srirampur, Dist. Mancherial.)

2. KARU RAMAPRAKASH, S/o Appa Rao, age: 31 years, Q.No. SD-327, Naspur Colony, C.C.C., Dist. Mancherial. (S.F/M.S., SRP-3 Incline, The Sccl Ltd., Srirampur, Dist. Mancherial.)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the **24.06.2023, by 11.30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 59 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
R.RAJABAPU& OTHERS.
.....Opponents

To,
Opposit Parties

5. NAKKA DILEEP, S/o Mallaiah, age: 31 years, H.No: 6-31/1, Flood Colony, Naspur, Dist. Mancherial. (Constable Prohibition & Exise Station, Asifabad.)

6. CHERLA MALLESH, S/o Bheemaiah, age: 51 years, H.No: 5-30/C, Near Q.NO.KD-280, Krishna Colony, Srirampur, Dist. Mancherial. (Pump Operator, RKP-1A Incline, The Sccl.Ltd., Mandamarri.)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the 24.06.2023, by 11.30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : AT ADILABAD
ARB.NO. 56 Of 2023

Between :
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi chit Fund Ltd) Br. Mancherial, Represented by its Foreman / Branch Manager
.. .. Disputant.
//AND//
N.SRIHARI& OTHERS.
.....Opponents

To,
Opposit Parties

1. NETHA SRIHARI, S/o Narsaiah, age: 40 years, H.No: 7-9 Indira Nagar, Khanapur, Dist. Nirmal. (Prop of M/S N.G.R.Eletronics and Service at Khanapur, Dist-Nirmal.)

2. PADALA POORNA CHANDAR, S/o Jeevan, age: 41 years, H.No: 11-36, Vidya Nagar, Khanapur, Dist. Nirmal. (Prop of Khanapur Wines at Khanapur, Dist-Nirmal.)

NOTICE

WHEREAS the Disputant Chit Fund Company, in the above dispute has instituted for recovery of money and the same is posted for your appearance in the above said Court on the **24.06.2023, by 11.30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Place: Mancherial.
Date: 07.06.2023
FOREMAN
M/S MARGADARSI CHIT FUND (P) LTD., MANCHERIAL.